పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 101 | విశాఖపట్నం | 10-1-2026 శనివారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue :101 | VISAKHAPATNAM | 10-1-2026 SATURDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram

రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902

భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత: చంద్రబాబు



- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కాజేసేందుకు గత ప్రభుత్వం కుట్ర
- వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో సంతకం
- 'మీ భూమి - మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభంలో సీఎం చంద్రబాబు

రాయవరం, పతాకం న్యూస్: గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు. భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, (తరువాయి 2వ పేజీలో)

2లో

జల వివాదాలను మనమే పరిష్కరించుకుందాం

చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

7లో

గాయంతో తిలక్ వర్మ దూరం.. రేసులో గిల్, శ్రేయస్

5లో

సమాధికి స్థలమివ్వాలని క్రైస్తవుల వేడుకలు

చివరి శ్వాస వరకు పిఠాపురానికి

సేవ చేస్తా: పవన్

పిఠాపురం, పతాకం న్యూస్: తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రేమను, ఆతిథ్యాన్ని తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ఆయన ఇవాళఅబ్రశ్రీశ్రీ మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్రా పిండి వంటల స్టాళ్లను వారు పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "సంక్రాంతికి తెలంగాణ సోదరసోదరీమణులను ఆహ్వానించి, వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపించాలి. పీఠికాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామాగా నిలవాలి" అని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటే కేవలం కోడిపందేలు, జూదాలు కాదని, సంస్కృతీ సంప్రదాయాల కలయిక అని అన్నారు. సరదాలను కాదనడం లేదని, కానీ పండుగ ఆ ఒక్కదానికే పరిమితం కాకూడదని సూచించారు. పిఠాపురం అభివృద్ధిపై మాట్లాడుతూ... "ఏదైనా కూలగొట్టడం తేలిక, కానీ నిర్మించడం చాలా కష్టం. ఒక కూటమిని నిర్మించి, అందరినీ ఏకతాటిపై నడపడం అంత సులభం కాదు. నేను వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చాను" అని అన్నారు. పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా దాన్ని పెద్దది చేసి వైరల్ చేస్తున్నారని ఆయన (తరువాయి 2వ పేజీలో)

ఘోర బస్సు ప్రమాదం...

12 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్: హిమాచల్ ప్రదేశ్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిర్మౌర్ జిల్లాలో ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి సుమారు 200 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. సిమ్లా నుంచి కుప్వీకి వెళుతున్న ఈ బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నారు.

పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

జగన్‌పై మంత్రి ఆనం ఫైర్

అమరావతి, పతాకం న్యూస్: వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జగన్ బయటకు మృదువుగా కనిపిస్తాడు కానీ లోపల మాత్రం కఠినంగా, కర్కశంగా ఉంటాడని ఆనం వ్యాఖ్యానించారు. సామాన్య ప్రజలు ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తిరస్కరించడాన్ని చూసి, దానికి ప్రజలే తప్పు చేశారని జగన్ అనడం అతని అవివేకానికి స్పష్టమైన ఉదాహరణ అని మండిపడ్డారు. జగన్ హయాంలో గంజాయి వంటి మాదకద్రవ్యాలను ప్రోత్సహించడం వల్ల యువత శక్తిని నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలోని యువకుల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. తన పాలనలో అన్నీ మంచి పనులే చేశానని జగన్ చెప్పుకుంటున్నాడు కానీ, వాస్తవానికి తన ఉనికిని కాపాడుకోవడం కోసమే అలా అంటున్నాడని విమర్శించారు. కుప్పంలో హంద్రీ–నీవా కాలువలో కృత్రిమంగా నీరు పారించి, అది తన ఘనకార్యమని చెప్పుకున్న జగన్, అమాయకులను వాడుకుని వాళ్ల జీవితాలను నాశనం చేశాడని మంత్రి ఆరోపించారు. ఇలాంటి ఆరోపణలు రాజకీయంగా హీట్ పెంచుతాయని... అయితే, సామాన్యులు ఇవి నిజమా కాదా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తుంటే వైసీపీ దాన్ని జీర్ణించుకోలేకపోతోందని, విధ్వంసం చేయడం, అరాచకాలు సృష్టించడమే వాళ్ల సిద్ధాంతమని విమర్శించారు.

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

సంపాదకీయం

ఏది నిజం?

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ ముఖ్యమంత్రితో ఏకాంతంగా మాట్లాడి ఆపివేయించానని, అందువల్లే పనులు నిలిచిపోయాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 3వ తేదీన ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. ఈ ప్రకటన మన రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు లేపింది. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటనపై చంద్రబాబు నాయుడు స్పందించి వాస్తవాలను ప్రజలకు వివరించాలని సిపిఎం, సిపిఐ పార్టీలు డిమాండ్ చేశాయి. చంద్రబాబు నాయుడు రాయలసీమకు ద్రోహం చేశారని వైసిపి నాయకులు విమర్శించారు. అయితే ఇప్పటి వరకు ముఖ్యమంత్రి ఈ విషయంలో స్పందించలేదు. ఈ పథకం మీ హయంలోనే ఆగిందని టిడిపి, వైసిపి నేతలు పరస్పర విమర్శలకు దిగారు. ఈ ఎత్తిపోతల పథకంతో ప్రయోజనం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం మీడియా సమావేశంలో చెప్పడంతో ఈ పథకం ఆగిపోయి నట్లేనా అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతుంది.

సగటున ప్రతి సంవత్సరం శ్రీశైలానికి 30 నుంచి 40 రోజులు వరద వస్తుంది. ఈ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు వినియోగించగలిగితే ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు, కనీసం 854 అడుగులు. ఈ నీటిని అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ ల మధ్య పంపకం జరిగింది. అయితే వరద కాలంలో వచ్చే నీటి వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరి నిర్మాణం జరిగింది. శ్రీశైలం ప్రాజెకులో 841 అడుగుల నీటి మట్టం వద్ద ఈ హెడ్ రెగ్యులేటర్ నిర్మించి, నీరు 881 అడుగుల వద్ద వున్నపుడు మాత్రమే తోడుకుంటామని అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై టిఆర్ఎస్ నాయకులు అనేక అభ్యంతరాలు చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకం చేపట్టింది. వీటివల్ల శ్రీశైలం ప్రాజెక్టులోకి రావలసిన నీరు తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో వరద నీటి వినియోగం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ముందుకు వచ్చింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరి దిగువన కుడి కాలువలోకి రోజుకు మూడు టింఎంసీల నీటిని ఎత్తిపోసేలా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 2020 మే 5న అనుమతి ఇచ్చింది. దీని అంచనా వ్యయం రూ.3,825 కోట్లు. సరైన సాంకేతిక అనుమతులు తీసుకోకుండా హడావుడిగా ఈ పనులు ప్రారంభించడంతో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు అయ్యింది. వెంటనే పనులు నిలిపివేయాలని ఎన్జీటి ఆదేశించింది. అయినా నాటి వైసిపి ప్రభుత్వం చెన్నై తెలుగుగంగ, రాయలసీమ త్రాగునీటి అవసరాల పేరుతో పనులు చేపట్టాలని 2023 ఆగస్టు 11న నిర్ణయించి సుమారు రూ.999 కోట్లు ఖర్చుచేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఈ పథకం గురించి పట్టించుకోలేదు. రాయలసీమ పథకాన్ని నేనే నిలిపివేయించానని రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనతో మరల ఇది చర్చనీయాంశమైంది. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాల్సిన సాగునీటి ప్రాజెక్టులు కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు అతిపెద్ద ఆదాయవనరుగా మారిపోయింది. జలయజ్ఞం ధనయజ్ఞంగా మారిపోయింది. ఏ పార్టీ అధికారంలో వున్నా ఇదే విధానం కొనసాగుతుంది. అవసరమైన నిధులు, సరైన అనుమతులు లేకున్నా అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో ప్రారంభించడం, మొబలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వడం వారి నుండి అధికారపార్టీల నేతలు కమీషన్లు తీసుకోవడం మన రాష్ట్రంలో పెరిగింది. రాష్ట్ర విభజన తర్వాత 2014-15 నుండి 2018-19 సంవత్సరాల మధ్య టిడిపి కాలంలో 56 సాగునీటి ప్రాజెక్టులకు (పోలవరంతో కలిపి) రూ.80,792 కోట్లు కేటాయించి రూ.56,894 కోట్లు ఖర్చుచేశారు. అయితే వీటిలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తికాలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించింది. ఈ రెండు ప్రభుత్వాలు ప్రారంభించిన పనులు పూర్తికావడానికి సుమారు రెండు లక్షల కోట్లు కావాలి. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెలల్లో ఎనిమిది వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు హడావుడి చేసింది. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రెండు కూడా రాష్ట్రాభివృద్ధి కోసమే కేంద్రంతో స్నేహం చేస్తున్నట్లు ప్రకటించుకున్నాయి. పోలవరం నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులు రాబట్టడంలో, అదనపు ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సాధించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల్లో కూరుకపోతుంది. ఇలాంటి స్థితిలో ఇప్పటి వరకు పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులలో వెనుకబడిన ప్రాంతాల ప్రాతిపదికన పూర్తి చేయాలి. అందులో భాగంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి దుర్భిక్ష ప్రాంత త్రాగు, సాగునీటి అవసరాలను కొంతైనా తీర్చాలి.

28 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ..!

న్యూఢిల్లీ, పతాకం న్యూస్: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 28నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1 ఆదివారం ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఖరారు చేసిన తాత్కాలిక షెడ్యూల్‌ను ఉటంకిస్తూ సీనియర్ అధికారి ఒకరు శుక్రవారం ప్రకటించారు. ఉభయసభలనుద్దేశించి జనవరి 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసగించనున్నట్లు తెలిపారు. సాంప్రదాయం ప్రకారం.. సంవత్సరంలో మొదటి పార్లమెంట్ సమావేశాల మొదటి రోజున రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. జనవరి 29న బీటింగ్ రిట్రీట్ వేడుకల (భారత గణతంత్ర వేడుకల ముగింపును సూచించే సైనిక సాంప్రదాయం) కారణంగా ఆరోజు సమావేశం నిర్వహించబడదు. జనవరి 30న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జనవరి 31న ఉభయసభలు సమావేశం కావు. ఫ్రిబవరి 1న ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం, కేంద్ర బడ్జెట్‌పై చర్చల అనంతరం, ఫిబ్రవరి 13న పార్లమెంట్ సుమారు నెలరోజుల పాటు వాయిదా పడనుంది. మార్చి 9న పార్లమెంట్ తిరిగి సమావేశం కానుంది. ఏప్రిల్ 2 గురువారంతో సమావేశాలు ముగియనున్నాయి. సాధారణంగా పార్లమెంట్ శుక్రవారం నాడు వాయిదా వేయబడుతుంది. అయితే ఏప్రిల్ 3 గుడ్‌ఫ్రైడే, ఆతర్వాత వచ్చే ఆదివారం దృష్టిలో ఉంచుకుని, సమావేశాలను ఏప్రిల్2న ముగించే అవకాశం ఉందని ఆ సీనియర్ అధికారి తెలిపారు. బడ్జెట్ సమావేశాల విరామాల్లో సంబంధిత స్టాండింగ్ కమిటీలు వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల, విభాగాల గ్రాంట్ల డిమాండ్లను పరిశీలించనున్నాయని అన్నారు.

63 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌ఘడ్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం దంతెవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో 18 మంది మహిళలు సహా మొత్తం 63 మంది మావోయిస్టులు భద్రతా బలగాల ముందు లొంగిపోయారు. వీరిలో 36 మందిపై మొత్తం రూ.1.19 కోట్ల రివార్డు ఉండటం గమనార్హం. దంతెవాడ జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) కార్యాలయంలో ఈ లొంగుబాటు కార్యక్రమం జరిగింది. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేలా మావోయిస్టులను ప్రోత్సహించేందుకు దంతెవాడ పోలీసులు చేపట్టిన 'పున మర్గం' (పునరావాసం – పునరుజ్జీవనం) ప్రచారమే ఈ భారీ లొంగుబాటుకు కారణమని అధికారులు తెలిపారు. డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్ బలగాలు వీరిని లొంగిపోయేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయి.లొంగిపోయిన వారిలో దర్భా డివిజన్, దక్షణ బస్తర్, పశ్చిమ బస్తర్, మాడ్ డివిజన్‌లతో పాటు ఒడిశాలో పనిచేసిన వారు కూడా ఉన్నారు. వీరిలో డివిజనల్ కమిటీ సభ్యులు (డీవీసీఎమ్) మోహన్ కడ్తీ, సుమిత్రా కడ్తీ, పీపుల్స్ పార్టీ కమిటీ సభ్యురాలు (పీపీసీఎమ్) హంగీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరిపై గతంలో అనేక దాడులు, హత్యలు, ఐఈడీ పేలుళ్లు, ఆస్తుల ధ్వంసం వంటి కేసులు నమోదై ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ నక్సల్ పునరావాస విధానం ప్రకారం, లొంగిపోయిన వారికి రూ. 50,000 తక్షణ సహాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు వివరించారు. ఈ లొంగుబాటు బస్తర్‌ను నక్సల్ రహిత ప్రాంతంగా మార్చే ప్రయత్నాల్లో ఒక పెద్ద విజయమని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పట్టిలింగం పేర్కొన్నారు.

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనిత

నక్కపల్లి, పతాకం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర హోం మంత్రి అనిత దర్శించుకున్నారు.శుక్రవారం ఉదయం తిరుమల ఆలయానికి చేరుకున్న మంత్రి అనిత స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు మరింత మెరుగైన సంక్షమం, అభివృద్ధిని అందించే శక్తిని కూటమి ప్రభుత్వానికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం ఆలయ వేదపండితులు ఆమెకు వేదాశీర్వచనం అందజేయగా, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి అనిత వెంట పలువురు అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

గోపవరం ప్రాథమిక పాఠశాలలో భోగి వేడుకలు

కొయ్యూరు, పతాకం న్యూస్: అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, చిట్టెంపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని గోపవరం గ్రామంలో శుక్రవారం జీపీఎస్‌టిడబ్ల్యూ పాఠశాలలో బోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వి. రమణ అధ్యక్షత వహించి,పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులకు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు మంచి విద్యతో పాటు ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో ఎదగాలని ఆయన ఆకాంక్షంచారు.ఈ వేడుకల్లో వైసీపీ నాయకులు గాంధీ,జగ్గరావు,రాజుబాబు, నాగరాజు,బద్రి వెంకటకృష్ణ రావు, యసురత్నం,నూకరాజు,పంతులు బాబు, లోవరాజు,చిన్న పోతురాజు,పోల్లుదొర, బోజ్జన్నదొర,రాంబాబు,లక్ష్మ,కొండలరావు, శాంతి,వరలక్ష్మ,సత్తిబాబు తదితర గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జల వివాదాలను మనమే పరిష్కరించుకుందాం

చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, పతాకం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. జల వివాదాలను పరస్పరం కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించుకుందామని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నీటి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కోర్టుల ద్వారా కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా, నీళ్లు కావాలా అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లు కావాలని చెబుతానని, అదే సమయంలో వివాదాలు కావాలా, పరిష్కారం కావాలా అని అడిగితే పరిష్కారం కావాలని స్పష్టంగా చెబుతానని ఆయన అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేడుక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని, కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని కోరారు. అలా అడ్డంకులు కలిగిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, దీనివల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదాలు కోరుకోవడం లేదని, పరిష్కారం మాత్రమే కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. తమకు కావలసింది రాజకీయ ప్రయోజనాలు కాదని, ప్రజల ప్రయోజనాలని అన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ ఉండాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాల్సిందే అన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒక్క అడుగు ముందుకు వేస్తే తాము 10 అడుగులు ముందుకు వేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు మన దేశానికి చెందిన వారే సీఈవోలుగా ఉన్నారని ఆయన తెలిపారు.

అడ్డతీగల మండల కేంద్రంలో పర్యటించిన ఐటీడీఏ పీవో

అడ్డతీగల, పతాకం న్యూస్: అడ్డతీగలలో పర్యటన భాగంగా వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీడీవీకే ప్రాజెక్టు భాగంగా జీడిపిక్కలు ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పిన్నారు దాని యొక్క యూనిట్ గ్రౌండింగ్ వివరాలను మరియు యూనిట్ నడుపుటకు కావలసిన సదుపాయంలను పిఓ బి స్మరణ రాజు విజిట్ చేసి ఉన్నారు మరియు మండల మహిళా సమాఖ్య సమావేశమునకు హాజరు అయ్యి సభ్యులకు బ్యాంకు లింకేజీ మరియు ఇతర రుణములు పెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు కావలసినంత అవకాశములు ఉన్నాయని అందరూ రుణములను ఉపయోగించి కొని వ్యాపారములను చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పియున్నారు అర్హత ఉన్న వారు పిఎంఇజిపి లను అప్లై చేసుకుని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పి ఉన్నారు గ్రామస్థాయిలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువెళ్లి గ్రామాలలో ఉన్న వారందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేసిన తర్వాత ఎంపిడిఓ ఆఫీస్ నందు జరుగుతున్న అంగన్వాడీ ప్రాజెక్ట్ మీటింగ్ ను సందర్శించి కార్యకర్తలకు పౌష్టిక ఆహార పంపిణీ సక్రమంగా అమలు చేయాలని మరియు పిల్లల బరువులు ఎత్తులు సక్రమంగా తూచి పిల్లలలో పౌష్టిక ఆహార లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే వేటమామిడి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు ప్రీ స్కూల్ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి అడిగి తెలుసుకున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత: చంద్రబాబు

కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు. గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు. ఈ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు సత్వరమే అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

సేవ చేస్తా: పవన్

ఆవేదన వ్యక్తం చేశారు. "పిఠాపురంలో కాకి ఈక పడినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పిల్లలు కొట్టుకున్నా కులాలను అంటగడుతున్నారు. కానీ, పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు" అని విమర్శించారు. భగవంతుని సంకల్పంతోనే తాను శక్తిపీఠమైన పిఠాపురంలో పోటీ చేశానని, అధికారంతో సంబంధం లేకుండా తన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తనను బలోపేతం చేస్తే మరింతగా పనిచేసే శక్తి వస్తుందని ఆయన తెలిపారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

అడ్డతీగల, పతాకం న్యూస్: అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అడ్వాన్సు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ముగ్గుల పోటీలు ,ఆటల పోటీలు ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతి ప్రధానం చేశారు. పి శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి 2 మాట్లాడుతూ సంక్రాంతి ,మూడు రోజులు పండుగ ఒక్కోరోజు ఒక్కో ప్రత్యేకత కలిగిన పండుగ రైతులకు పాడిపంటలు ఇంటికి వచ్చి ఇంటిళ్లపాటి సంతోషంగా ఉండే రోజు కావున సంక్రాంతి, రైతుల పండుగ విద్యార్థులు తప్పనిసరిగా మన సాంప్రదాయాలు కట్టు బోట్టు ఆచార్య వ్యవహారాలు పాటించాలని, బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఇటువంటి చక్కని కార్యక్రమాలను ఈ పాఠశాలలో నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమేష్ , శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో 'ఖాళీ కుర్చీల' దర్శనం.. సమయపాలన ఏదీ?

హుకుంపేట, పతాకం న్యూస్: హుకుంపేట ఐసిడిఎస్ కార్యాల యంలో సిబ్బందికి బాధ్యతను గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గురువారం ఉదయం 11 గంటల సమయం దాటుతున్నా కార్యా లయంలో సిబ్బంది లేక ఖాళీ కుర్చీలే దర్శనమిస్తుండటం గమనార్హం. ప్రభుత్వ యంత్రాంగంలో సమయ పాలన అనేది కేవలం నిబంధన మాత్రమే కాదు, అది ప్రజల పట్ల అధికారులకు ఉన్న ప్రాథమిక బాధ్యత. ఐసిడిఎస్ వంటి కీలకమైన శాఖలో ప్రతి నిమిషం విలువైనదని, నిర్ణీత సమయానికి విధులకు హాజరైనప్పుడే కార్యాలయ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని సిబ్బంది గుర్తించాలి. తమ కోసం కేటాయించిన సీట్లలో అధికారులు సమయానికి అందుబాటులో లేకపోవడం వల్ల పాలనాపరమైన పనులు మందగించే అవకాశం ఉంది. ప్రతి ఉద్యోగి తమ విధిని గుర్తించి, కార్యాలయ వేళలను పాటించినప్పుడే ప్రభుత్వం ఆశించిన ఆశయాలు నెరవేరుతాయి. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉన్నారా లేక ఇతర విధుల్లో ఉన్నారా అన్నది పక్కన పెడితే, కార్యాలయం తెరచి ఉన్న సమయంలో బాధ్యతాయుతమైన సిబ్బంది అందుబాటులో ఉండటం కనీస ధర్మం. ఇప్పటికైనా హుకుంపేట ఐసిడిఎస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది స్పందించి సమయపాలన విషయంలో స్వయం నియంత్రణ పాటించి, విధులకు జవాబుదారీగా ఉంటూ ఆదర్శంగా నిలవాలి. ఉన్నతాధికారులు కూడా ఈ అంశంపై దృష్టి సారించి సిబ్బందికి తగిన దిశానిర్దేశం చేసి కార్యాలయ పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

నాతవరం జనసేన కార్యాలయంలో జనవాణి-9 వినతులు స్వీకరణ



నర్సీపట్నం, పతాకం న్యూస్: నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 9 వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. భూసమస్యలు, పింఛన్లు, ఇళ్ల పట్టాల అంశాలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి వినతిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన ప్రజల నుంచి పుట్టిన పార్టీ అని, ప్రజా సంక్షమమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై విస్తృత అవగాహన సదస్సు

గొలుగొండ, పతాకం న్యూస్: గొలుగొండ మండలం ఏ.ఎల్.పురంలో శుక్రవారం జాతీయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపిపిబి) సహకారంతో ఆర్థిక సమగ్రత శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐపిపిబి మేనేజర్ శివ,నర్సీపట్నం సబ్‌డివిజనల్ ఇన్స్పెక్టర్ రమేష్ హాజరై, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సేవింగ్స్ అకౌంట్లు, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ బీమా పథకాలు, డిజిటల్ లావాదేవీలు, ప్రభుత్వ డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలపై వివరించారు. గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలను సులభంగా, సురక్షతంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించాలని, మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ప్రతినిధులు,ఐపిపిబి అధికారులు,పోస్టల్ సిబ్బంది, ఏ.ఎల్.పురం పోస్ట్‌మాస్టర్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష

విశాఖపట్నం, పతాకం న్యూస్: జిల్లాలో చేపడుతున్న సంక్షమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులు, ఇతర కార్యక్రమాల నిర్వహణ, ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తన కార్యాలయంలో సమీక్ష జరిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో డిఆర్‌సి నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో ఆయన ఈ సమావేశం జరిపారు. గత డిఆర్‌సిలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఒలు సుధా సాగర్, సంగీత్ మాధుర్ పాల్గొన్నారు.

రూ.4 వేల కోట్లతో జీవీఎంసీ బడ్జెట్

విశాఖపట్నం, పతాకం న్యూస్: మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) అధికారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.నాలుగు వేల కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. దీనిపై చర్చించేందుకు మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ ఈనెల 12న సమావేశం కానున్నది. బడ్జెట్ ముసాయిదా జీవీఎంసీ ఆదాయ, వ్యయాలకు దగ్గరగా ఉండేలా రూపొందించాలని, ఎక్కువ అంచనాలను చేర్చి భారీ బడ్జెట్‌ను తయారుచేయడం సరికాదని ఫైనాన్స్ విభాగం అధికారులకు కమిషనర్ కేతన్‌గార్గ్ సూచించారు. దీంతో అధికారులు జీవీఎంసీకి వార్షిక ఆదాయం అన్ని మార్గాల ద్వారా రూ.1,500 కోట్లు వరకు వస్తుంది కాబట్టి, రూ.మూడు వేల కోట్లు ఖర్చుపెట్టేలా బడ్జెట్ ముసాయిదాను తయారుచేశారు. అదే సమయంలో బడ్జెట్‌ను తక్కువగా చూపించడం వల్ల భవిష్యత్తులో వివిధ హెడ్‌లకు కేటాయింపులు, రుణాలు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు పొందేందుకు ఇబ్బందిగా మారుతుందని కమిషనర్‌కు అధికారులు వివరించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉన్న గ్రాంట్లు, పథకాలను గుర్తించి ఆ మేరకు బడ్జెట్‌లో చేర్చాలని కమిషనర్ చెప్పారు. జీవీఎంసీకి వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.రెండు వేల కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని, ఆ మొత్తానికి రెట్టింపు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుందనే అంచనాలతో బడ్జెట్ ముసాయిదాను రూ.నాలుగు వేల కోట్ల అంచనాతో రూపొందించారు. దీనిని తుది మెరుగుల కోసం కమిషనర్‌కు పంపించారు. కమిషనర్ సంతృప్తి చెందితే ఈనెల 12న జరిగే స్టాండింగ్ కమిటీ ఆమోదానికి ముసాయిదాను పంపిస్తారు. ఒకవేళ మార్పులు, చేర్పులు సూచిస్తే, ఆ మేరకు చేసి స్టాండింగ్ కమిటీ ముందు పెడతారు. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌తో పోల్చితే తాజా బడ్జెట్ దాదాపు రూ.600 కోట్లు తక్కువ కావడం విశేషం.

ఉప్పరగూడెంలో రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు పంపిణీ

బుచ్చయ్యపేట, పతాకం న్యూస్: మండలంలోని పి పి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఉప్పరగూడెం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రకాల భూ సమస్యల పరిష్కారం కొరకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందుబాటులోకి తెచ్చిందని దీనిలో రైతుల వివరాలు క్యూఆర్ కోడ్ తో అనుసంధానమై ఉండడం వలన భూ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని తెలిపారు.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం తగదు



విశాఖపట్నం, పతాకం న్యూస్: టౌన్ కొత్త రోడ్డు వద్దగల డంపింగ్ యార్డులో చెత్తను ఎప్పటికప్పుడు కాపులుప్పాడకు తరలించాలని, లేకుంటే అందుకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తప్పవని దక్షణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయన కొత్త రోడ్డు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు మాట్లాడుతూ కొన్ని రోజులుగా డంపింగ్ యార్డులో చెత్త తొలగించడం లేదని, అందువల్ల తీవ్రమైన దుర్వాసన, దోమల బాధతో ఇబ్బంది పడుతున్నామని, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఫిర్యాదు చేశారు. డంపింగ్ యార్డ్‌లో చెత్త నిల్వకుగల కారణాలపై అక్కడ సిబ్బందిని ఎమ్మెల్యే అడిగారు. అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం...

అనకాపల్లి, పతాకం న్యూస్: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి పట్టణంలోని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనకాపల్లి జీవీఎంసీ మోడల్ ప్రైమరీ పాఠశాల లోని విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె. విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఈఎన్టి టీ వైద్య నిపుణులు డాక్టర్ కె. విష్ణుమూర్తి, పిల్లల వైద్య నిపుణులు ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కే నాగేంద్ర కుమార్ సుమారు 90 మంది విద్యార్థిని విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. విష్ణుమూర్తి మాట్లాడుతూ సంపూర్ణ పోషక ఆహారము తీసుకోవడం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన అనారోగ్యం గురి కాకుండా ఉంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. సన్యాసినాయుడు, కె. దేవి నిరోష, కె. లలితా, శివశంకర్, డి లావణ్య, ట్రస్ట్ సిబ్బంది బి ఈశ్వర్ రావు, సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అడవి మనుగడ పైనే మానవ మనుగడ ఆధారపడి ఉంది.. అడవులను రక్షద్దాం జీవకోటికి ప్రాణవాయువును ప్రసాదిద్దాం

చింతపల్లి, పతాకం న్యూస్: అడవి మనుగడపైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని, అడవులకు నిప్పు పెట్టడం అంటే పర్యావరణానికి ముప్పు తెచ్చుకోవడమేనని చింతపల్లి రేంజ్ తాజంగి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి. ఎరుకులమ్మ హెచ్చరించారు. తాజంగి సెక్షన్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన (ఫైర్ అవేర్నెస్) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజంగి పంచాయతీ సర్పంచ్ మహేశ్వరి, స్థానిక ఎంపీటీసీ, పీసా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై అటవీ అధికారులతో కలిసి తాజంగి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ ఎరుకులమ్మ మాట్లాడుతూ, వేసవి కాలంలో అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు ప్రకృతికి తీరని నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక చిన్న నిప్పు రవ్వ వల్ల ఎగిసిపడే మంటలు కళ్ల ముందే వేల ఎకరాల అటవీ సంపదను బుగ్గిపాలు చేస్తాయని, ఈ ప్రమాదాల వల్ల దశాబ్దాల కాలంగా పెరిగిన విలువైన కలప వృక్షలు నశించడమే కాకుండా భూమిలోని సహజ సిద్ధమైన తేమ ఆవిరైపోయి నేల నిస్సారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మన్యంలో లభించే అరుదైన, విలువైన ఔషధ మొక్కలు కాలిపోవడం వల్ల ఆయా జాతులు శాశ్వతంగా అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేవలం వృక్ష సంపదకే కాకుండా, అడవిని నమ్ముకున్న వన్యప్రాణులకు ఈ కార్చిచ్చు మరణశాసనంగా మారుతోందని, జంతువుల ఆవాసాలు ధ్వంసమవ్వడం వల్ల అవి ప్రాణభయంతో జనావాసాల్లోకి వస్తున్నాయని వివరించారు. పక్షల గుడ్లు, చిన్న చిన్న ప్రాణులు మంటల్లో చిక్కుకుని చనిపోవడం వల్ల జీవవైవిధ్యం దెబ్బతింటుందని, ఇది భవిష్యత్ తరాలకు ఎంతో నష్టమని గ్రామస్తులకు స్పష్టం చేశారు. "అడవికి నిప్పు - పర్యావరణానికి ముప్పు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని, అడవిని రక్షించడంలో ప్రజలంతా అటవీ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు కె. విశ్వనాథం, యు. హిమబిందు, ఇతర అటవీ సిబ్బంది పాల్గొని అటవీ సంరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

కరకలో జడ్పీటీసీ గ్రాంట్‌తో త్రాగునీటి బోరుకు శంకుస్థాపన

బుచ్చయ్యపేట, పతాకం న్యూస్: మండలంలోని కరక గ్రామంలో జడ్పీటీసీ గ్రాంట్ నిధులతో ఏర్పాటు చేసిన త్రాగునీటి బోరును వైసీపీ మండల అధ్యక్షులు జోగా కొండబాబు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన త్రాగునీటి సరఫరా కల్పించడమే లక్ష్యంగా ఈ బోరును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం

పాల్గొన్న అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, పతాకం న్యూస్: అనకాపల్లి పట్టణంలో స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ రివ్యూ సమావేశం లో అనకాపల్లి జోన్ కు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా హెడ్ క్వార్టర్ అయినందున, ఎక్కువ అభివృద్ధి లో వచ్చే అవకాశం ఉంది కాబట్టి పరిశ్రమలు అనకాపల్లిలో ఎక్కువ గా రాబోతున్నాయని కాబట్టి భవిష్యత్తులో రెసిడెన్షియల్ గా కమర్షియల్ గా ఎక్కువ అభివృద్ధి చెందే అవకాశం ఉంది కాబట్టి ఒక సాటిలైట్ టవర్ లా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ సంబంధించి మెరుగైన వాటర్ మెరుగైన సప్లై కోసం అభివృద్ధి పరచాల్సి ఉంది, రోడ్డు సంబంధించి పట్టణ, నూకాలమ్మ తల్లి మెయిన్ రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ విషయంలో అనకాపల్లి వెనుకబడి ఉందని విశాఖపట్నం తో పోలిస్తే దీనిపైన కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, మున్సిపల్ ఆఫీస్ లో డంపింగ్ యార్డ్ ని పండగలోపు అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని, మున్సిపల్ ఆఫీస్ ఇప్పుడున్న బిల్డింగ్ పూర్తిగా డ్యామేజీ ఉందని, ఆ ప్లేస్ లో మంచి కమర్షియల్ కాంప్లెక్స్, ఆఫీస్ ఏర్పాటు చేస్తే రెవెన్యూ జనరేట్ అవుతుందని, జీవీఎంసీ పరిధిలో ఉద్యోగాలు ఎక్కువ ఖాళీగా ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే ఉద్యోగ నియామకం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 22 ఎ కింద చాలామంది ఇబ్బంది పడుతున్నారని, బ్యూటిఫికేషన్ సంబంధించి అనకాపల్లి వైజాగ్ వెళ్లే రోడ్లో హైవే రింగ్ వద్ద, ఏ ఎం ఏ ఎల్ కాలేజీ జంక్షన్ ఇలా సుమారు 6 జంక్షన్ లని అభివృద్ధి చేసి అవసరం ఉందని, ఎన్టీఆర్ స్టేడియం బాగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని దీంతోపాటు జిమ్స్ కూడా ఏర్పాటు చేయాలని, ఆర్ఓ ఆఫీస్ లో వెనుక ఉన్న గెస్ట్ హౌస్ వర్క్ నిలిచిపోయి ఉన్నాయని పూర్తిచేస్తే అనకాపల్లి గవర్నమెంట్ గెస్ట్ హౌస్ ఉంటుందని, అనకాపల్లి మెయిన్ రోడ్డు బాగా ఇబ్బంది పడుతున్న దృశ్య రింగ్రోడ్డు విస్తరణ చేసి బ్యూటిఫికేషన్ చేయవలసిన అవసరం ఉందని, అనకాపల్లి 2 రైల్వే ఓవర్ బ్రిడ్జి లు ఉన్నాయి అందులో ఒకటి రైల్వే స్టేషన్ వద్ద, రెండవది రాజుపాలెం వల్లూరు వెళ్లే రోడ్లో ఉందని, రాజుపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్కు వస్తుందని, ల్యాండ్ పూలింగ్ సంబంధించి, రైతు బజారుకు సంబంధించి, చిరు వ్యాపారస్తులకు ప్రత్యేక ప్రదేశం కూడా ఏర్పాటు చేయాలని ఇవన్నీ అభివృద్ధి పరిచాలని జీవీఎంసీ కమిషనర్ కి వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఇతర ఉన్నత అధికారులు, జీవీఎంసీ కార్పొరేటర్లు, అనకాపల్లి జోన్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రటరీ తగ్గి వెంకటరమణకు గ్రేడ్-2 పదోన్నతి.. మండల సిబ్బంది ఘన సన్మానం

గొలుగొండ, పతాకం న్యూస్: గొలుగొండ మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న తగ్గి వెంకటరమణకు గ్రేడ్-2 కార్యదర్శిగా పదోన్నతి లభించడం,రోలుగుంట మండలానికి బదిలీ కావడంతో గొలుగొండ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు. డిప్యూటీ ఎంపీడీవో పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. వెంకటరమణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గొలుగొండ మండలంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, కొత్త బాధ్యతల్లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బంది కోరారు. సన్మాన కార్యక్రమం సహృద్భావ వాతావరణంలో జరిగింది.

ప్రోటోకాల్ గురించి ప్రశ్నిస్తే మా పైనే ఎదురుదాడి?

జీకేవీధి, పతాకం న్యూస్: అల్లూరి జిల్లా జీకేవీధి లో ప్రజలు రెండు దపాలు గా చీత్కరించిన పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అహం తగ్గలేదు ఇటు వంటి ఒంటెద్దు పోకడలు తో ముందుకు వెళ్తే మీరు ఎన్నిసార్లు పోటీ చేసిన ప్రజలు మెచ్చరని వైసీపీ నాయకులు విమర్శించారు. మేము ఎప్పుడు అభివృద్ధి కి అడ్డు కాదు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయకుండా శంకుస్థాపన కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు అన్నదే మా ప్రశ్న అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేసేది ప్రజాధనం తోనా లేక రోడ్లు, బ్రిడ్జి లు ఏమైనా నారా వారి రెడ్ బుక్ ఖాతా నుండి నిర్మిస్తున్నారా, లేక కూటమి నాయకుల జేబుల్లోంచి ఖర్చు పెడుతున్నారా అని ఎద్దేవా చేశారు. కూటమి నాయకులకు రాజ్యాంగం హక్కులు చట్టాలు వర్తించవా మనది ప్రజా స్వామ్య దేశం అనుకుంటున్నారా లేకపోతే నియంత పాలన అనుకుంటున్నారా ఈరోజు మాజీ ఎమ్మెల్యే గా గిడ్డి ఈశ్వరి ప్రజల్లో చలా మణి అవుతున్నారు అంటే మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పలెనే అన్న విషయం మర్చిపోవద్దన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన విషయం గురించి మేము ప్రశ్నిస్తే మా పార్టీ నాయకులు మీద కూటమి పార్టీ నాయకులు అభివృద్ధి ని అడ్డుకోవడం అని అనడం చాలా హాస్యాస్పదంగా వుంది. అసలు కూటమి నాయకులకు ప్రోటోకాల్ గురించి ఏమైనా తెలుసా అని ప్రశ్నిస్తున్నాం. దేశాధ్యక్షులు అయినా పంచాయితీ కి వచ్చేముందు స్థానిక సర్పంచ్ ని ముందు సంప్రదించి రావాలి అన్న విషయం తెలియదా రాష్ట్రం లో కేంద్రం లో ప్రజలు మీకు అధికారం ఇచ్చి ఉండొచ్చు కానీ అధికారం శాశ్వతం కాదు ఈరోజు రాష్ట్రం లో అధికారం మీకు వుంది కానీ స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యే జడ్పీటీసీ,ఎంపీటీసీ సర్పంచ్ ఇలా ప్రతీ పదవుల్లో మా పార్టీ కి చెందిన వారమే ఉన్నాం .రాబోయే ఎన్నికలలో ఖచ్చితంగా 2029 లో జగన్ మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్య మంత్రి అవుతారు. ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుం

అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

అరకు లోయ, పతాకం న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ పి. చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ కె కుమారస్వామి పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ ఈ వేడుకల ద్వారా విద్యార్థులు సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించారని, అదే విధంగా సంప్రదాయాల పట్ల గౌరవం పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. తదంతరం ప్రిన్సిపల్ పి చలపతిరావు మాట్లాడుతూ సాంస్కృతిక వైవిధ్యం, సంప్రదాయాలతో కలిసి అద్భుతంగా సాగాయి.రంగవల్లులు భోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు, అధ్యాపకులు గిరిజన సంప్రదాయ దింసా డాన్స్ చేస్తూ అందరి మనసులను ఆకర్షించారు.తెలుగు జానపద నృత్యాలు, కోలాటం మరియు విద్యార్థుల అద్భుతమైన నృత్య ప్రదర్శనలు వేడుకలను మరింత ఉత్సాహవంతం చేశాయి.అందరూ సాంప్రదాయ దుస్తులు ధోతీలు,చీరలు ధరించి పండగ వాతావరణాన్ని సృష్టించారు.కళాశాల ఆవరణలో భోగి మంటలు వేసి, కొత్త బియ్యంతో పొంగలి వండి దైవానికి నివేదించడం ప్రధాన హైలైట్గా మారింది. డిగ్రీ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు కేవలం పండగ జరుపుకోవడమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు గుర్తు చేసే అవకాశంగా మారాయని తెలిపారు. కార్యక్రమంలో ఎం ఆర్ ఐ పట్టాసి శంకర్ రావు, ఇరు కళాశాలల అధ్యాపకులు సుందరిరాణి, నాగబాబు, విజయలక్ష్మి, స్వర్ణలత, సుభాన్, బలరాం,మురళి కృష్ణ, జ్యోతి, రక్షత, అన్నపూర్ణ, ప్రణీత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

సీతంపేట, పతాకం న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావు హెచ్చరించారు. సీతంపేట ఏజెన్సీలో ఆయన పర్యటించారు. పలు పాఠశాలలు, అంగ్‌వాడీ కేంద్రాలు, జీసీసీ డీఆర్ డిపోలను పరిశీలించారు. స్థానిక గిరిజన సంక్షమ ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వడ్డించిన అన్నం సరిగ్గా ఉడకకపోవడాన్ని గుర్తించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హడ్డుబంగి ఆశ్రమ, సీతంపేట గురుకుల పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. సీతంపేట అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా అయిన కోడిగుడ్ల బరువులో హెచ్చుతగ్గులు ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. జామితోట అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. గొయిది, హడ్డుబంగి గ్రామాల్లోని జీసీసీ డీఆర్ డిపోలను పరిశీలించారు. స్టాక్ రికార్డులను సరిగా లేకపోవడంతో డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ చిన్నకృష్ణ, సీఎస్‌డీటీలు రమేష్, సన్యాసిరావు, విద్యాశాఖ ఏడీ రామజ్యోతి, జీసీడీవో భారతి, ఎంఈవో ఆనందరావు, ఫుడ్‌సేఫ్టీ అధికారి వినోద్‌కుమార్, ఐసీడీఎస్ అధికారులు ఉన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలపై రాజకీయ జోక్యం తగదు

రాజాం, పతాకం న్యూస్: అంగన్‌వాడీ కార్య కర్తలపై రాజకీయ జోక్యం తగదని ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షరాలు వి.లక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్, రాజాం ప్రొజెక్టు కమిటీ నాయకు రాలు సీహెచ్ రూపాదేవి డిమాండ్ చేశారు.స్థానిక ఐసీడీఎస్ ప్రొజెక్టు కార్యాలయం ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 11 ఐసీడీఎస్ ప్రొజెక్టులలో ఒక్క రాజాంకు తప్ప అన్ని ప్రొజెక్టులలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రొజెక్టు పరిధిలో ఉన్న సంగాం, మరువాడ, కింజంగి, ఇరువడా ఆయాల కు పదోన్నతి కల్పించకుండా అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. జీవో నెం-2 పనులు తక్షణమే అమ లు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించా రు. స్థానిక ఐసీడీఎస్ పీడీ సన్యాస మ్మకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షరాలు జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.త్రినాథ, సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

రౌతును కలిసిన శ్రీ మరిడిమాంబ వర్తక సేవా సంఘం సభ్యులు

పరవాడ, పతాకం న్యూస్: పరవాడ మండలం, లంకెలపాలెం జంక్షన్లో ఉన్న శ్రీ మరిడిమాంబ వర్తక సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస రావును శుక్రవారం నాడు వర్తక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజ ేశారు. ముఖ్యంగా లంకెలపాలెం జంక్షన్ లో బొగ్గు లారీలు నుంచి వస్తున్న బొగ్గు బూడిద కాలుష్యం వల్ల వ్యాపారస్తులందరూ పడుతున్న ఇబ్బందుల గురించి కార్పొరేటర్ కి వివరించారు. వెంటనే కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొండా నారాయణరావు, రాము డాక్టర్ అధ్యక్షులు కోట్ని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారులు నానాజీ (కిరాణా), బొక్క మురళి ప్రధాన కార్యదర్శి బొక్క నాని, మంత్రి గిరిప్రసాద్, కార్యదర్శులు లంక రాజు, రాజు (సూపర్ మార్కెట్) పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

విజయనగరం, పతాకం న్యూస్: రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చొక్కాపు రామారావు కోరారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి కమీషన్ ఇవ్వడం లేదన్నారు. క్వింటా బియ్యం బస్తాకు రూ.300 కమీషన్ పెంచాలన్నారు. డీలర్లకు రూ.5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అలాగే డీలర్లకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించాలని, 60 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా డీలర్ల సంఘం కార్యదర్శి ఉమాశంకరరావు, రామభద్రపురం ఎంపీటీసీ సభ్యుడ్ను భవిరెడ్డి చంద్ర పాల్గొన్నారు.

గజరాజుల బీభత్సం

కొమరాడ, పతాకం న్యూస్: మండలంలోని సోమినాయుడువలస గ్రామ పరిధిలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. వెంపటాపు ఆదినారాయణ అనే రైతు మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసుకున్న 300 కిలోల టమాటాను, పడాల హరి ప్రసాద్‌కు చెందిన అరటి పంటను ధ్వంసం చేశాయి. పగటి వేళల్లో ఆర్తాం కొండల్లో ఉంటున్న ఏనుగులు సాయంత్రం వేళల్లో పంట పొలాల్లోకి ప్రవేశిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి ఒకే ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఏ.ఎల్.పురం జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గొలుగొండ, పతాకం న్యూస్: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ.ఎల్.పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సాహవంతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు,సంక్రాంతి సంబరాలకు సంబం ధించిన కార్యక్రమాలు ప్రదర్శించారు. సంప్రదాయ నృత్యాలు,పాటలు, నాటికలు తదితర కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్.రాజుల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిం చారు.సంక్రాంతి సంబరాలు సందర్భంగా సాంస్కృతిక వైవిధ్యాన్ని, సంప్రదాయాలను కొనియాడుతూ విద్యార్థులకు సంతోషకరమైన గుర్తుగా నిలిచే కార్యక్రమంగా ఈ ఉత్సవాలు అందరి మనసుల్లో నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి.రమణ, ఎల్.రమేష్,వి.ఎల్.ఎన్.మూర్తి (లచ్చు మాస్టర్), సి.హెచ్.వి.రమణ తదితరులు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

'పరకామణి' కేసు బలహీనపర్చారు

అమరావతి, పతాకం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో చోరీ కేసు బలహీనపర్చినట్లుగా స్పష్టం అవుతోందని హైకోర్టు పేర్కొంది. నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులపై సిఐడి, ఎసిబి నివేదికలను పరిశీలిస్తే టిటిడిలోని అప్పటి అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు రవికుమార్‌తో కుమ్మక్కయ్యా రని పేర్కొంది. దీనిపై సిఐడి, ఎసిబి, డిజిలు చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. ఎసిబి ప్రాథమిక నివేదిక ప్రకారం రవికుమార్‌ను ప్రభుత్వ అధికారిగా పరిగణించవచ్చునని పేర్కొంది. ఈ కేసులో పిటిషన్‌పై తదుపరి విచారణను జనవరి 31కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. టిటిడి బోర్డు తీర్మానం, ఈవో అనుమతి లేకుండానే 2023 సెప్టెంబర్ 9న లోక్ అదాలత్‌లో ఎవిఎస్ఒ వై.సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ రాజీ చేసుకోవడంపై సమగ్ర దర్యాప్తును కొనసాగించాలని సిఐడిని ఆదేశించారు. చట్ట నిబంధనలను అమలు చేయని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించింది. పరకామణిలో తక్షణ సంస్కరణలపై టిటిడి సమర్పించిన నివేదిక అస్పష్టంగా ఉందని, ఆచరణయోగ్యమైన ప్రతిపాదనలతో రావాలని మరోసారి ఆదేశించింది. కానుకల లెక్కింపునకు టేబుళ్లు ఏర్పాటు చేయాలన్న కోర్టు సూచన అమలు సాధ్యం కాదని టిటిడి ఈవో పేర్కొనడాన్ని తప్పుపట్టింది. ఇప్పుడు కానుకలు లెక్కిస్తున్న వారి పట్ల అనుసరిస్తున్న విధానం మానహక్కులను దెబ్బతీసేలా, హుందాతనాన్ని దిగజార్చే విధంగా ఉన్నాయని, ఇవి జీవించే హక్కులను హరించడం కిందకే వస్తుందని అభిప్రాయపడింది. పరకామణిలో చోరీ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అప్పటి టిటిడి ఎవిఎస్ఒ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వై.సతీష్ కుమార్ మతిపై దర్యాప్తును వేగంగా చేయాలని సిఐడిని ఆదేశించింది. సతీష్ మృతిపై సిఐడి నివేదిక ద్వారా కీలక విషయాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో చార్జిషీట్ దాఖలయ్యే వరకు పోలీసుల దర్యాప్తును పర్యవేక్షిస్తామని ప్రకటించింది. ఈ కేసును లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకున్న వ్యవహారంపై సిఐడి విచారణకు సింగిల్ జడ్జి ఆదేశించడాన్ని సవాలు చేస్తూ నిందితుడు రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్ విచారణ ఈ నెల 29కి వాయిదా పడింది. పరకామణి చోరీ కేసులో ఏదో జరగకపోతే రూ.15కోట్లు టిటిడికి ఎందుకు సరెండర్ చేసి కేసును కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేసుకుంటారనే సందేహాన్ని హైకోర్టు వ్యక్తం చేసింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయబోమని తేల్చి చెప్పింది

ఈ రహదారిలో ప్రయాణం నరకం

ధర్మవరం, పతాకం న్యూస్: మండలపరిధిలోని ధర్మ పురి నుంచి చిన్నూరు బత్తలపల్లికి వెళ్లే రహదారి మట్టిరోడ్డు కావడంతో కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ఆ రహదారి గుండా ప్రయాణించాలంటే ఆ రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారు. ఇప్పటికే రోడ్డు కోతకు గురైన ప్రదేశంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పలువురు గాయాలపాలైయ్యారని ఆయా గ్రా మస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతు న్నాయని, రహదారి నిర్మాణం చేపట్టాలని, కోతకు గురైన ప్రదేశంలో మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టిం చుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎన్నో ఏళు ్లగా ఈ మట్టిరోడ్డులోనే ప్రయాణం చేస్తున్నామని, చాలా ఇబ్బందికరంగా ఉం దని వాపోతున్నారు. రాత్రివేళ భయంభయంగా ప్రయాణం చే యాల్సి ఉంటుందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రోడ్డు మంజూరు చేయాలని ఆ రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన అండర్ 14 కబడ్డీ పోటీలు

చోడవరం, పతాకం న్యూస్ : ప్రేమ సమాజం వేదిక గా స్థానిక సాకేత్ ఫౌండేషన్ మరియు క్రీడాభారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న అండర్ 14 కబడ్డీ పోటీల్లో చోడవరం పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలబాలికల సుమారు 30 టీములు పోటీల్లో పాల్గొనగా మొదటి రోజు పోటీలన్నీ స్థానిక చోడవరం సభ రిజిస్టర్ గీతా లక్ష్మ ప్రారంభించారు క్రీడలు శారీరిక రాడుతుందో పాటు మానసిక ఉత్సాహాన్ని అందిస్తాయని క్రీడల ద్వారా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దొరుకుతుందని ఈ సందర్భంగా గీతా లక్ష్మ తెలియజేశారు మొదటి రోజు పోటీలు క్వాటర్ ఫైనల్స్ పూర్తి చేసుకోగా రెండవ రోజు 10 వ తారీఖున సెమీఫైనల్స్, ఫైనల్స్ నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ఫౌండేషన్ ప్రతినిధులు సూర్యప్రకాశ్ మాస్టారు శ్రీనివాస్, క్రీడ భారతి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రాజు, ఆర్.వేణుగోపాల రావు మాస్టారు, జాయింట్ సెక్రెటరీ పుల్లేటి గణేష్, వ్యాయామ ఉపాధ్యాయులు అప్పలనాయుడు గారు ,వెంకట్రావు గారు, శ్రీనివాస్ మాస్టారు , నాగమణి మేడం, రామకృష్ణ, చోడవరం మార్తాన్ రన్నర్ నాగేశ్వరరావు , డ్రాయింగ్ మాస్టర్ సూర్యనారాయణ , టీవీ రమణ మాస్టారు, ఆడమ్స్ పాల్గుని, మహతి, వాసవి, ఉషోదయ స్కూల్స్,ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాధికి స్థలమివ్వాలని క్రైస్తవుల వేడుకోలు

ఏలూరు, పతాకం న్యూస్: ఏలూరు నగరంలో ఉన్న క్రైస్తవులకు తమ బంధువు లేదా కుటుంబ సభ్యుడో మరణిస్తే ఎక్కడ ఖననం చేయాలో అంతుపట్టని సమస్యగా మారింది. సమాధికి ఆరు అడుగుల స్థలం ఇవ్వండంటూ నగరంలో క్రైస్తవులు ప్రజా ప్రతినిధులను, అధికారులను రెండేళ్ల నుంచి మొర పెట్టుకుం టున్నారు. అదిగో స్థలం, ఇదిగో స్థలం అంటూ హామీలు ఇస్తున్నారే తప్ప అమలు కావడం లేదు. దీంతో ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతంలో ఉన్న క్రైస్తవుల సమాధుల తోటలో పాత సమాధులను తవ్వి అక్కడే ఖననం చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అయితే అంతస్తులుగా ఇళ్లు కట్టినట్లుగా వారి కుటుంబ సభ్యులను బట్టి ముందుగానే సమాధులను అంతస్తులుగా కట్టి బతికి ఉండగానే సిమెంటుతో తయారు చేసిన బాక్స్‌లను ఒక బాక్సుపై మరో బాక్సు పెట్టి సిద్ధంగా ఉంచుకున్నారంటే ఇక్కడ సమాధులకు స్థల కొరత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

బ్రిటిష్ వారి హయాంలో 1876లో తంగెళ్లమూడి ప్రాంతంలో ఊరికి చివరిగా రెండు ఎకరాల భూమిని సమాధుల తోటగా కేటాయించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్‌గా 1980లో పనిచేసిన బి.దానం మరో రెండు ఎకరాలను సమాధుల తోటకు కేటాయించారు. ఆ స్థలం 2022 వరకూ వచ్చింది. ఇక సమాధు లతో నిండిపోవడంతో అడుగు పెట్టడానికి చోటు లేని పరిస్థితి ఉండడంతో నగర కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లారురు. 2022 జూన్‌లో మరో 27 సెంట్ల భూమిని ఆ సమాధుల తోట పక్కనే ఉన్న స్థలాన్ని కేటాయించి ఇచ్చారు. ఆ స్థలం కూడా నిండిపోయింది. అప్పటి నుంచి ఏలూరు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ వర్కింగ్ కమిటీ (2011లో స్థాపితం) ఆధ్వర్యంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందిస్తూనే ఉన్నారు.

ఓ ప్రజా ప్రతినిధి హామీతో 2025 నవంబరు 25న చౌదిమెళ్ళ దగ్గర ఉన్న తమ్మి లేరు ఏటిగట్టు ప్రాంతాన్ని సమాధుల తోటగా ఉపయోగించుకోవడానికి ఈ కమిటీ ఆధ్వర్యం లో ఎక్స్‌కవేటర్‌తో పనులు ప్రారంభించగా చుట్టు పక్కల వారు అడ్డుకోగా చివరకు నీటి పారుదల శాఖ అధికారులు వచ్చి ఆ పనులను నిలిపివేశారు. ఇప్పుడు ఏలూరు నగరంలో క్రైస్తవులు ఎవరైనా మరణిస్తే సమాధి చేయడానికి స్థలమే లేని పరిస్థితి. ఇంక తమ కుటుంబాలకు చెందిన, పూర్వీకులకు చెందిన సమాధులు ఆ తోటలో ఉంటే వాటిని తవ్వివేసి అక్కడ సమా?ధి చేసుకోవడానికి మాత్రమే అనుమతిస్తున్నారు. గతేడాది ఇలా 73 సమాధులను తొలగించి మృత దేహాలను ఖననం చేశారు.

ఉద్యోగ రీత్యా, వృత్తిరీత్యా, జీవనోపాధికో ఎంతో మంది పల్లెల నుంచి ఏలూరు పట్టణానికి వలస వచ్చి జీవిస్తున్నారు. ఇక్కడే పుట్టి పెరుగుతున్న వారు ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఎన్నోఏళ్ళ క్రితం ఆ గ్రామాన్ని వదిలి వచ్చినా మృత దేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకువెళ్ళి ఈ గ్రామవాసేనంటూ నమోదు చేయించి ఆ గ్రామంలో ఉన్న క్రైస్తవుల తోటలో ఖననం చేసి సమాధులు కడుతున్నారు. సాధారణంగా క్రైస్తవ సమాధులు 3 అడుగులు వెడల్పు, 7 అడుగుల పొడవు గొయ్యి తీస్తారు. ఇంత స్థలంలోనే వారు సమాధి చేసుకోవాలి. సిమెంటు కట్టడాలైన ఈ స్థలంలోనే చేసుకోవాలి. అంతకు మించి ఎక్కువ చేయడానికి కమిటీ అంగీకరించదు. కానీ కనీసం ఈ జాగా కూడా సమాధి చేయడానికి లేదంటే ఆ సమాధుల తోట ఎంతగా నిండిపోయిందో అర్థం చేసుకోవచ్చు.

వివిధ మతాలకు అవసరమైన స్థలాలను ప్రభుత్వాలే ఇవ్వాలని కోర్టులు ఆదేశించాయి. ఉమ్మడి రాష్ట్రం ఉండగా 2008లో జీవో నంబర్ 1235 (రెవెన్యూశాఖ) ద్వారా విడుదల చేశారు. ప్రభుత్వమే సమాధులకు స్థలాలు కేటాయించాలని అక్కడ అవసరమైన విద్యుత్‌లైట్లు, నీటి సదుపాయం కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని నగరంలోని క్రైస్తవులు వాపోతున్నారు. మరోవైపు క్రైస్తవులంతా చందాలతోనైనా స్థలం కొనే ఆలోచనలో సమావేశాలు కొనసాగిస్తున్నారు. ఇంకోవైపు ప్రజా ప్రతినిధులతో సమావేశమై తమ సమస్యను తెలుపుతున్నారు. ఎవరైనా మరణిస్తే మృత దేహాలను ఏమి చేయాలి, ఎక్కడ ఖననం చేయాలనే ఆలోచనలో క్రైస్తవులు గుండె బరువుతో సమాధి స్థలం కోసం ఎదురు చూస్తున్నారు.

ఎట్టకేలకు తీరనున్న ట్రాఫిక్ సమస్య

గుంతకల్లు, పతాకం న్యూస్: స్థానిక ధర్మవరం గేటు వద్ద ట్రాఫిక్ సమస్య ఎట్టకేలకు తీరనుంది. గుంతకల్లు పట్టణానికి మూడు వైపులా రైల్వే గేట్లు, ఇరుకైన రైలు వంతెనలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. అంతేకాకుండా ఒకసారి గేటు వేశారంటే దాదాపు 20 నిమిషాల దాకా గేటు తెరుచుకోదు. వెంటవెంటనే రెండు రైళ్లు వ చ్చాయంటే ఇక చెప్పాల్సిన పనిలేదు. ధర్మవరం గేటును తొలగించి అక్కడ ఆర్‌యూబీని నిర్మించేందుకు పన్నెండేళ్లుగా రాజకీయ నాయకులు, అధికారులు కృషి చేస్తున్నా ప్ర యత్నాలు ఫలించలేదు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మనారాయణ రైల్వే అధికారులతో మంతనాలు జరిపి ఆర్‌యూబీ నిర్మాణానికి ఒప్పించారు. అ లాగే నిర్వాసితులకు పరిహారాలను చెల్లించడానికి పురపాలక సంఘం డబ్బు చెల్లించేలా ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చారు. ధర్మవరం రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటును తొలగించి ఆర్‌యూబీని నిర్మించేందుకు అవసరమయ్యే ప్రైవేటు స్థలాల సేకరణ, తాగునీటి పైప్‌లైన షిఫ్టింగ్ కోసం రూ. 4.10 కోట్లు సమకూర్చాల్సి వచ్చింది. ఇందుకుగానూ రైల్వేశాఖ రూ. 1.80 కోట్లు ఇవ్వగా, పురపాలక సంఘం నుంచి రూ. 2.30 కోట్ల నిధులు ఇవ్వడానికి నిర్ణయించారు. రైల్వే శాఖ నిర్ణీత సొమ్మును చెల్లించగా, ధర్మవరం గేటు వద్ద ఉన్న పైప్‌లైనను రూ. 95 లక్షలతో గత సంవత్సరంలో మరో మార్గం గుండా మళ్లించారు. అలాగే 15 మంది నిర్వాసితులకు రూ. 3.15 కోట్ల పరిహారాలను ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. దీంతో ధర్మవరం గేటును తొలగించి సమీపంలో రోడ్ అండర్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఇందుకోసం రైల్వే శాఖ తన నిధులతో టెండర్లను నిర్వహించింది. వంతెన పనులు చేయడానికి అనుకూలంగా గుంతబావి వద్ద మునిసిపల్ అధికారులు ఈ నెల రెండో తేదీ నుంచి ఆ రాస్తాను మూసేశారు. అతి త్వరలో ఆర్‌యూబీని నిర్మించేందుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

తిరుమలలో రికార్డు స్థాయిలో వైకుంఠ ద్వార దర్శనాలు... వివరాలు వెల్లడించిన టీటీడీ

తిరుపతి, పతాకం న్యూస్: కలియుగ వైకుంఠం తిరుమలలో 10 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతంగా ముగిశాయి. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు సాగిన ఈ దర్శనాల్లో టీటీడీ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. టీటీడీ కల్పించిన ఏర్పాట్లపై 93 శాతం భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2024లో 6.83 లక్షల మంది, 2023లో 6.47 లక్షల మంది దర్శించుకోగా, ఈసారి ఆ సంఖ్య భారీగా పెరిగింది. ఈ 10 రోజుల్లో శ్రీవారి హుండీ ద్వారా రూ.41 కోట్ల ఆదాయం సమకూరింది. రికార్డు స్థాయిలో 44 లక్షల లడ్డూలు విక్రయించామని చైర్మన్ వివరించారు. గతేడాదితో పోలిస్తే ఇది 10 లక్షల లడ్డూలు అధికం. అన్నప్రసాదాల వితరణ కూడా 27 శాతం పెరిగినట్లు తెలిపారు.

పక్కా ప్రణాళిక, ఏఐ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించడం వల్లే అంచనాలకు మించి భక్తులకు దర్శనం కల్పించగలిగామని బీఆర్

నాయుడు పేర్కొన్నారు. కల్యాణకట్ట, పారిశుద్ధ్యం, వైద్య సేవలు భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయని చెప్పారు. 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లతో చేసిన అద్భుత అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.

"ఈ వైకుంఠ ద్వార దర్శనాలను శాంతియుతంగా విజయవంతం చేసిన భక్తులకు, అహర్నిశలు శ్రమించి మెరుగైన సేవలు అందించిన అధికారులు, సిబ్బంది మరియు సేవకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

తరచూ తలనొప్పి వేధిస్తుందా?

తలనొప్పి ఏదో సమయంలో అందరినీ వేధిస్తుంది. చిరాకు, సహనం కోల్పోయేలా చేస్తుంది. అయితే, దీని ప్రభావం ఒక్కొక్కరిపై ఒక్కోలా ఉంటుంది. దీన్ని తగ్గించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. కాఫీ తాగడం, పెయిన్ రిలీవర్స్ వాడడం, ఇంకా ఎక్కువైతే డాక్టర్‌ని సంప్రదిస్తుంటారు. ఈ క్రమంలో తల నొప్పికి కారణమయ్యే కొన్ని సాధారణ కారణాలు జీవనశైలికి సంబంధించినవి ఉంటాయం టున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

అకారణంగా తలనొప్పి వేధిస్తుంటే రోజూ ఎన్ని నీళ్లు తాగుతున్నారో ఒకసారి చెక్ చేసు కోవాలంటున్నారు నిపుణులు. నీటి శాతం తగ్గినా తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. శరీరంలో నీరు తగ్గినప్పుడు మెదడు తాత్కాలికంగా కుంచించుకుపోతుందని పేర్కొంటున్నారు. దీంతో మెదడు పుర్రె నుంచి కాస్త వెనక్కి జారి, నొప్పికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో తగినన్ని నీళ్లు తాగగానే యథస్థితికి వస్తుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, నొప్పి తగ్గుతుందని సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ తలనొప్పికి కారణమవుతుందని అధ్యయనం పేర్కొంది. భోజనం దాటవేయడం వల్ల కూడా తలనొప్పి రావొచ్చంటున్నారు నిపుణులు. తరచూ తలనొప్పితో బాధపడేవారు దీన్ని గుర్తుంచు కోవాలని సూచిస్తున్నారు. కొందరికి పిండి పదార్థాలు, మిఠాయిల వంటివి తిన్నప్పుడూ నొప్పి వస్తుండొచ్చని పేర్కొంటున్నారు. ఇలాంటివి గమనిస్తే ఆయా పదార్థాలకు దూరంగా ఉండటం మేలని సలహా ఇస్తున్నారు. సరిగా కూర్చోకపోవటం, నిలబడకపోవటం వల్ల తల, మెడ, దవడలు, భుజాల వెనక కండరాలు ఒత్తిడికి లోనవుతాయంటున్నారు నిపుణులు. ఎక్కువసేపు ఇలాగే ఉండిపోతే అక్కడి నాడుల మీదా ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. ఇది తలనొప్పికి దారితీస్తుందని వివరిస్తున్నారు. పేలవమైన భంగిమ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది.

రాత్రిళ్లు గాఢ నిద్రపోకుండా మధ్య మధ్యలో మేల్కొవడం, తగినన్ని గంటలు నిద్ర లేకపోవడం వల్ల తలనొప్పి వస్తుందంటున్నారు నిపుణులు. నిద్రలో దంతాలను బిగించడం, నిద్రకు ముందు గట్టిగా ఉన్న ఆహారాన్ని నమలడం వల్ల తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. అలాగే, దిండు సరిగా లేకపోతే భుజం, మెడ కండరాలు ఒత్తిడికి గురవుతాయని, ఇది తలనొప్పికి కారణమ వుతుందని వివరిస్తున్నారు. రాత్రిళ్లు స్మోకింగ్ చే యడం, మద్యాన్ని తీసుకోవడం వల్ల నిద్రకు భంగం కలుగుతుందని నిపుణులు చెబు తున్నారు. ఈ క్రమంలో మద్యంతో మూత్రం ఎక్కువగా వస్తుందంటున్నారు. మూత్రంతో పాటు ఉప్పు, విటమిన్లు, ఖనిజాలు బయటకు పోతాయని పేర్కొంటున్నారు. దీంతో శరీరంలో నీరు, ఖనిజ లవణాల సమతుల్యత అస్తవ్యస్తమై తలనొప్పి రావొచ్చని వివరిస్తున్నారు. ఆల్కహాల్, ముఖ్యంగా రెడ్ వైన్ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది. జలుబు, ఫ్లూ, అలర్జీ కారణంగా ఊపిరి సరిగ్గా అందక పోవడం, వాతావరణ కాలుష్యమూ తలనొప్పికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. అలాగే, ఒత్తిడి, ఆందోళన కారణంగా హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. దీంతో తలపట్టేసినట్టుగా ఉండి నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు. తలనొప్పి వచ్చినప్పుడు నీరు ఎక్కువగా తీసుకోవాలని అష్ట్రం.బన అధ్యయనం పేర్కొంది. మజ్జిగ వంటి చలవ చేసే పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

చెవి దగ్గర, నుదురు, తలపై భాగాల్లో మసాజ్ చేయడం మేలని సూచిస్తున్నారు. ముక్కు పై నుంచి కిందికి మసాజ్ చేయడం, నొక్కడం వంటివి చేయాలని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే రక్తప్రసరణ బాగా జరిగి తలనొప్పి తగ్గుతుందని వివరిస్తున్నారు.

అలాగే, చెవి వెనక మసాజ్? చేయాలని తెలియజేస్తున్నారు. చెవిని బాగా తిప్పి పైకి కిందకి కొద్దిగా లాగడం వల్ల కూడా ఉపశమనం లభిస్తుందని వివరిస్తున్నారు.

శ్వాస వ్యాయామం చేయడం వల్ల కూడా తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందం టున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడుకి ఆక్సిజన్ అంది రక్తప్రసరణ బాగా జరుగుతుందని చెబుతున్నారు. దీని వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుందని పేర్కొంటున్నారు.

కుర్చీలో కూర్చున్నప్పుడు వెన్నుముక నిటారుగా ఉండాలంటున్నారు నిపుణులు. పాదాలు నేలకు సమాంతరంగా ఆని ఉండాలని సూచిస్తున్నారు

నిద్రకు ఉపక్రమించే ముందు ధూమపానం, మద్యం జోలికి వెళ్లకపోవడమే మంచిదం టున్నారు.

చర్మ ఆరోగ్యానికి 'విటమిన్ సి' పాత్ర కీలకం

యవ్వనంగా కనిపించాలని, అందంగా మెరిసిపోవాలని మగువలు ఆరాటపడు తుంటారు?. అందంగా కనిపించాలని ప్రతి రోజు ఏదో ఒక రూపంలో సౌందర్య ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. కొందరు ఇంట్లో లభించే పదార్థాలను వాడితే, మరికొందరు బ్యూటీ పార్లర్లకు వెళుతుంటారు. అయితే, పార్లర్?కు వెళ్లే పని లేకుండా సహజంగానే అందాన్ని పెంపొందించుకోవాలంటే విటమిన్ సి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకో వాలంటున్నారు పరిశోధకులు. తద్వారా ఆరోగ్యపరంగానే కాదు, సౌందర్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! శరీరానికి సహజసిద్ధ రక్షణ కవచం చర్మం. రోజూ వాతా వరణ కాలుష్యం, ఎండ, గాలి కారణంగా ఈ కవచం దెబ్బ తింటుంటుంది. దాని పరిరక్షణలో కొలాజెన్ కీలకం. ఇది చర్మానికి సాగే గుణాన్ని, దృఢత్వాన్ని, తేమను కాపాడుకునే లక్షణాన్ని అందిస్తుంది. ముడతలు పడటం వంటి వాటిని తగ్గిస్తుంది. చర్మ సహజసిద్ధ పునరుజ్జీవన సామర్థ్యాన్ని ఇనుమడింపచేస్తుంది. తీవ్ర సూర్యకాంతి వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది.

చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షంచడంలో సి విటమిన్ పాత్ర కీలకం, అందువల్ల సౌందర్య లేపనాల్లో దీన్ని విరివిగా వాడుతుంటారు. అయితే, దీన్ని స్కిన్ కేర్ ఉత్పత్తుల ద్వారా పొందడం కన్నా, ఆహారం ద్వారా తీసుకుంటే మెరుగైన ఫలితాన్ని పొందొచ్చంటున్నారు నిపుణులు. దీంతో అది రక్త ప్రవాహంలో కలిసి, చర్మంలోని ప్రతి పొరనూ చేరుతుందని చెబుతున్నారు. దీనివల్ల చర్మంలో కొలాజన్ వృద్ధి చెంది, నిగారింపు పెరుగు తుందని పేర్కొంటున్నారు. చర్మం పలుచబడే సమస్య తగ్గుతుందన్నారు. విటమిన్ సి మన చర్మంలో వర్ణద్రవ్యం ఉత్పత్తిని నిరోధించడం ద్వారా నల్ల మచ్చల రూపాన్ని తగ్గిస్తుందని అధ్యయనం పేర్కొంది. కొలాజన్ ఉత్పత్తికి విటమిన్ సి చాలా అవసరం. ఇది ప్రొలిల్ హైడ్రాక్సిలేజ్, లైజిల్ హైడ్రాక్సిలేజ్ అనే ఎంజైమ్‌లను బలమైన కొలాజన్ ఆకృతులను ఏర్పరిచేలా వీలు కల్పిస్తుంది. అందువల్లే చర్మపరిరక్షణ ఉత్పత్తుల్లో దీన్ని జోడిస్తుంటారు. అయితే, ఇది నీటిలో సులువుగా కరిగిపోతుంటుంది. అంతేకాదు, చర్మం వెలుపలి పొర ద్వారా అంత సులువుగా లోపలికి చొచ్చుకెళ్లలేదు. ఈ క్రమంలో న్యూజి లాండ్‌లోని ఒటాగో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు చర్మం-సి విటమిన్ తీరుతెన్నులపై పరిశోధన చేశారు. ఇందులో భాగంగా 24 మంది ఆరోగ్య వంతులను పరిశీలించారు. వారికి విటమిన్ సి పుష్కలంగా ఉండే ఒకరకంగా కివీ పండును రోజుకు రెండు చొప్పున ఇచ్చారు. ఇది 250 మైక్రోగ్రాముల సి విటమిన్‌ను తీసుకోవడంతో సమానం. 8 వారాల పాటు దీన్ని కొనసాగిం చారు. ఈ క్రమంలో వారి చర్మంలోని సి విటమిన్ స్థాయిని పరిశీలించారు. చర్మం మందం, సాగే గుణం, అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ సామర్థ్యం, పైపొరలోని కణాల పునరుజ్జీవనం వంటి అంశాలపైనా దృష్టి సారించారు. చర్మం, రక్తంలోని సి విటమిన్ పరిమాణాలకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. సి విటమిన్ పుష్కలంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తంతో పాటు చర్మంలోనూ ఈ విటమిన్ పరిమాణం పెరుగుతుందని వెల్లడైంది. దానికి తగ్గట్టే కొలాజన్ ఉత్పత్తి, వెలుపలి చర్మపొర పునరుజ్జీవనానికి దోహదపడినట్లు వివరిం చింది. రక్తం, చర్మంలోని సి విటమిన్?ల పరిమాణం దాదాపు ఒకేలా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. చర్మంలోని అన్ని పొరల్లోకి ఇది చొచ్చుకెళుతున్నట్లు తొలిసారిగా వారు రుజువు చేశారు.

రక్త ప్రసరణ ద్వారా వచ్చే సి విటమిన్‌ను శోషించుకోవడంలో చర్మకణాలు చాలా సమర్థంగా వ్యవహరిస్తున్నట్లు తేలింది.

జిల్లాలో ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

అనకాపల్లి, పతాకం న్యూస్: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతున్నది. ఖరీఫ్‌లో 45 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టుకోగా.. ఇంతవరకు 28,538 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లాలో గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 54,645 హెక్టార్లలో వరి సాగు చేపట్టినట్టు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నారు. సీజన్ ఆరంభంలో వర్షాలు మొహం చాటేసినప్పటికీ.. ఆగస్టు నుంచి వర్షాలు సమృద్ధిగా కురిసి, పంట చేతికొచ్చే సమయం వరకు వాతావరణం అనుకూలించింది. దీంతో 60 వేల టన్నులకుపైగా ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయాధికారులు అంచనా వేయగా, రైతుల నుంచి 45 వేల టన్నుల ధాన్యం సేకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం 65 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు గతంలోనే ప్రకటించారు. వీటిలో 60 కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. మిగిలిన ఐదు కేంద్రాలను ఒకటి, రెండు రోజుల్లోనే ప్రారంభిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకారం సాధారణ రకం ధాన్యం క్వింటా రూ.2,300, 'ఎ' గ్రేడ్ ధాన్యం రూ.2,320 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ నెల 7వ తేదీనాటికి 9,237 మంది రైతుల నుంచి 28,538.32 టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఎంఎస్‌పీ ప్రకారం ఈ ధాన్యం విలువ రూ.68.17 కోట్లు. ఇందులో రూ.59.25 కోట్లు ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. మరో 1,023 మంది రైతులకు సబంధించిన రూ.8.92 కోట్ల చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతున్నది. కొంతమంది రైతుల ఆధార్, ఫోన్ నంబర్లు... బ్యాంకు ఖాతాలకు సరిపోలకపోవడంతో డబ్బుల చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు జోక్యం చేసుకొని ఒకటి, రెండు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తున్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్ముకున్న రైతులు డబ్బుల కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను నిర్ణీత సమయంలో ప్రారంభించడమే కాకుండా, ధాన్యం డబ్బులను 24 గంటల్లోనే ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో పడేలా ఏర్పాట్లు చేసింది. అధిక శాతం రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవడానికి ముందుకు వస్తున్నారని, ఫలితంగా లక్ష్యం మేరకు ధాన్యం సేకరణ జరుపుతామని పౌరసరఫరాల సంస్థ డీఎం తెలిపారు. అన్ని కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగం పుంజుకుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలన్నారు.

రణం కోట గ్రామం వరకు తారు/ సీసీ రోడ్డు కోసం హుకుంపేటలో ఆందోళన

పాడేరు డెక్కన్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, దుర్గం పంచాయతీ పరిధిలోని రణం కోట గ్రామంలోకి తారు రోడ్డు లేదా సీసీ రోడ్డు వేయాలని డిమాండ్‌తో స్థానికులు ఆందోళన చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు, వంతాల వెంకట రావు ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిర్వహించారు.

సూడిపల్లి కొండల రావు మాట్లాడుతూ... అడవి తల్లి బాటలో 8 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో తారు రోడ్డు మంజూరైందని, అయితే సంపంగి పుట్టు వద్దకు వెళ్లే ముందు రణం కోట గ్రామం లోపలికి 210 మీటర్ల దూరానికి తారు లేదా సీసీ రోడ్డు వేయాల్సి ఉందని తెలిపారు.కాంట్రాక్టర్ డబ్బులు సరిపోవడం లేదనే నెపంతో ఆ భాగాన్ని వదిలేస్తున్నారని, ఇది ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై ఐటీడీఏ గ్రీవెన్స్‌లో పీఓ తిరుమణి శ్రీ పూజ దృష్టికి తీసుకువెళ్లగా, 20 శాతం ఎక్సెస్ అమౌంట్ జత చేసి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు.స్థానికుడు వంతాల వెంకట రావు మాట్లాడుతూ... తారు రోడ్డు గ్రాంట్ అయినప్పుడే పూర్తి చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు రావచ్చని, రోడ్డు గ్రాంట్ కాదనే ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ రోడ్డు పూర్తయితే గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు తగ్గుతాయని స్థానికులు ఆశిస్తున్నారు. అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో భాస్కర్ రావు, కొండతాబేలి ప్రసాద్ రావు, గెమ్మెలి భాస్కర్ రావు, మర్రి ప్రసాద్, కొండ తాబేలి సూరి బాబు, మర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన రుతురాజ్ గైక్వాడ్

టీమిండియా బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. మహారాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్.. దేశవాళీ క్రికెట్‌లో ఓ సంచలన రికార్డు నెలకొల్పాడు. ఈ టోర్నీలో భాగంగా గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ 134 పరుగులతో అద్భుత సెంచరీ చేశాడు. ఈ సెంచరీతో విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో అత్యధిక సెంచరీలు (15) చేసిన బ్యాటర్‌గా ఆ జట్టుకే చెందిన అంకిత్ బావ్నే రికార్డును సమం చేశాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గైక్వాడ్ 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు సాధించాడు. ఇది ఈ సీజన్‌లో అతడికిది రెండో సెంచరీ. అతడి ఇన్నింగ్స్ వల్లే మహారాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 249 పరుగుల స్కోరు చేయగలిగింది. మరోవైపు వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అంకిత్ బావ్నే డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే రుతురాజ్ విజయ్ హజారేలో కేవలం 59 ఇన్నింగ్స్‌ల్లోనే 15 సెంచరీల మైలురాయిని అందుకోవడం విశేషం. అంకిత్ బావ్నే ఈ రికార్డు కోసం వందకు పైగా మ్యాచ్‌లు ఆడాడు. ఈ జాబితాలో రుతురాజ్, బావ్నేల తర్వాతి స్థానాల్లో కర్ణాటక సూపర్ జోడీ దేవదత్ పడిక్కల్, మయాంక్ అగర్వాల్ (13 సెంచరీలు) ఉన్నారు. ముఖ్యంగా పడిక్కల్ ప్రస్తుత సీజన్‌లోనే నాలుగు సెంచరీలతో చెలరేగి ఆడాడు. ఇలాగే కొనసాగితే రుతురాజ్ రికార్డుకు బ్రేక్ పడే అవకాశం లేకపోలేదు. ఆశ్చర్యం ఏంటంటే.. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ, సౌరవ్ గంగూలీ, ఎంఎస్ ధోని వంటి భారత వన్డే దిగ్గజాలు కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఈ రికార్డు దరిదాపుల్లోకి రాలేదు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్‌ను న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం అందరినీ ఆశ్చర్యం కలిగించింది. దక్షణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అయినా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్‌ను పక్కన పెట్టడం చర్చనీయాంశమైంది.

గాయంతో తిలక్ వర్మ దూరం.. రేసులో గిల్, శ్రేయస్

టీ20 ప్రపంచకప్‌నకు ముందు న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు సిద్ధమవుతున్న టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం రాజ్‌కోట్‌లో వృషణాలకు శస్త్రచికిత్స చేయించుకున్న కీలక మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ ఆ సిరీస్ తొలి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఫిబ్రవరి 7న ప్రపంచ కప్ ఆరంభం కానున్న నేపథ్యంలో తిలక్ పరిస్థితి టీమిండియాకు ఆందోళన కలిగించేదే. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన తిలక్ వర్మ(ఱఱశ్రీఖ్ఱ ఖ్ఱతీఖ్ఱ)కు మ్యాచ్ తర్వాత గాయమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిలక్ స్థానంలో ఆడే ప్లేయర్‌పై అంతటా చర్చ మొదలైంది. ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ముఖ్యంగా ముగ్గురు ఆటగాళ్లు రేసులో ఉన్నారు. వారెవరంటే..

తిలక్ వర్మ స్థానాన్ని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయి. టీ20ల్లో ఓపెనర్‌గా విఫలమవడంతో గిల్.. తన వైస్ కెప్టెన్సీతో పాటు జట్టులో స్థానం కూడా కోల్పోయిన విషయం తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గిల్ మిడిలార్డర్ బ్యాటర్‌గానే తన టీ20 కెరీర్ ప్రారంభించాడు. అతను మిడిలార్డర్‌లో కూడా బ్యాటింగ్ చేయగలడు. 2018 నుంచి 175 టీ20లు ఆడిన గిల్.. 5,412 పరుగులు చేశాడు. అయితే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో గిల్ చెలరేగితేనే అతనికి పిలుపు దక్కే అవకాశాలు

తిలక్ వర్మ స్థానంలో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్(ఞ్రప్తతీవఖ్ఱం ×ఎవతీ)కు అవకాశం దక్కవచ్చు. టీ20ల్లో అయ్యర్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేయగలడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అతను అద్భుత ప్రదర్శన కనబర్చినప్పటికీ భారత టీ20 జట్టులో అయ్యర్‌కు చోటు దక్కలేదు. పంజాబ్ తరఫున అయ్యర్ 604 పరుగులు చేశాడు. 2023 నుంచి శ్రేయస్ ఒక్క అంతర్జాతీయ టీ20 కూడా ఆడలేదు. ఇటీవలే గాయం నుంచి కోలుకున్న అతడికి సెలెక్టర్లు అవకాశం ఇవ్వవచ్చు. అతడు కూడా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో సత్తా చాటాల్సి ఉంది.

తిలక్ వర్మను భర్తీ చేసే ఆటగాళ్ల రేసులో రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ ప్రాధాన్యత ఇస్తే పంత్‌కు అవకాశం దక్కుతుంది. ఇప్పటికే వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ ఉన్న నేపథ్యంలో పంత్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే టీ20ల్లో పంత్‌కు గొప్ప ఫామ్ లేదు. దూకుడుగా ఆడే సామర్థ్యం ఉంది. టీ20 ప్రపంచకప్ 2024 విన్నింగ్ టీమ్‌లో పంత్ సభ్యుడిగా ఉన్నాడు. ఇప్పటి వరకు అతను 144.40 స్ట్రైక్‌రేట్‌తో 5291 పరుగులు చేశాడు.

'ది రాజాసాబ్'

మూవీ రివ్యూ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కించిన తాజా చిత్రం ది రాజాసాబ్' ఈరోజు (జనవరి 9, 2026) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇటీవలి కాలంలో ప్రభాస్ నటించిన చిత్రాలన్నీ భారీ స్థాయి, సీరియస్ కథలతో సాగగా, ఈసారి మాత్రం పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకున్నారు. ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిన ది రాజాసాబ్ ద్వారా వింటేజ్ ప్రభాస్‌ను మళ్లీ చూపించాలన్నదే చిత్రబృందం లక్ష్యంగా ప్రచారం చేసింది. మరి ఆ ప్రయత్నం ఎంతవరకు ఫలించింది? ప్రేక్షకులకు సినిమా ఏ స్థాయి అనుభూతిని ఇచ్చింది? ఇప్పుడు చూద్దాం.

ఒకప్పుడు దేవనగర సంస్థానానికి చెందిన జమీందారు గంగాదేవి (జరీనా వాహబ్). గత వైభవాన్ని వదిలేసి మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్) తో కలిసి సాధారణ జీవితం గడుపుతుంది. వయసు కారణంగా మతిమరుపు సమస్యతో బాధపడుతున్న గంగమ్మ చాలా విషయాలు మర్చిపోయినా, తన భర్త కనకరాజు (సంజయ్ దత్)ను మాత్రం మరిచిపోదు. కలల్లో కనిపిస్తున్న తన భర్తను వెతికి తీసుకురావాలని రాజా సాబ్‌ను కోరుతుంది. అయితే, అసలు విషయం ఏమిటంటే, మార్మిక విద్యల్లో నిపుణుడైన కనకరాజే నానమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజ మహల్‌కు రప్పిస్తాడు. అక్కడ జరిగే సంఘటనలు రాజాసాబ్ జీవితాన్ని పూర్తిగా మార్చేస్తాయి. కనకరాజు గతం ఏమిటి? అతని లక్ష్యం ఏంటి? రాజాసాబ్ ఈ ప్రమాదాల నుంచి ఎలా బయటపడ్డాడు? భైరవి (మాళవిక మోహనన్), బ్లెస్సీ (నిధి అగర్వాల్)గా పరిచయమైన మహిళల పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెరపైనే తెలుసుకోవాల్సిందే.

లార్జర్ దెన్ లైఫ్ పాత్రలతోనే అలవాటైన ప్రభాస్ ఈసారి కామెడీ టచ్ ఉన్న ఫాంటసీ హారర్ జానర్‌ను ఎంచుకోవడం ప్రశంసనీయం. అలాగే అలాంటి స్టార్‌తో ఈ తరహా సినిమా చేయాలని దర్శకుడు మారుతి ముందుకు రావడం కూడా మంచి ప్రయత్నమే. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే ఒకప్పటి సరదా ప్రభాస్ మళ్లీ కనిపించాడన్న భావన ప్రేక్షకుల్లో కలుగుతుంది. కామెడీ టైమింగ్, ఎనర్జీతో ప్రభాస్ పాత్రను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు.

అయితే, కథను తెరపై ఆవిష్కరించడంలో దర్శకుడికి కొంత తడబాటు కనిపిస్తుంది. ముఖ్యంగా ప్రథమార్థం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపదు. హారర్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ టెన్షన్ బిల్డ్‌అప్ సరిగా లేకపోవడంతో అవి పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోయాయి. కామెడీ సన్నివేశాలు నవ్విస్తాయిగానీ కొత్తదనం మాత్రం కొరవడింది. పాటలు కూడా ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా లేవు.

ద్వితీయార్థంలో మాత్రం ప్రభాస్– సంజయ్ దత్ మధ్య నడిచే సంఘర్షణ సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తుంది. కనకరాజు పాత్రలో సంజయ్ దత్ మైండ్ గేమ్స్, మార్మిక శక్తులతో హీరోకు సవాల్ విసిరే తీరు ఆకట్టుకుంటుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో తెరకెక్కించిన పతాక సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ఇక్కడ ప్రభాస్ నటన, యాక్షన్, కామెడీ కలగలిసిన ప్రదర్శన అభిమానులను సంతృప్తిపరుస్తుంది.

ప్రభాస్ తన లుక్, ఎనర్జీతో అభిమానులను మెప్పించాడు. మాళవిక మోహనన్ గ్లామర్‌తో పాటు యాక్షన్ సన్నివేశాల్లోనూ ఆకట్టుకుంది. నిధి అగర్వాల్ పాటలకే పరిమితమైంది. కనకరాజుగా సంజయ్ దత్ బలమైన పాత్రలో కనిపించినా, పరిచయం చేసిన స్థాయిలో పాత్ర పూర్తిగా వినియోగించుకోలేదన్న భావన కలుగుతుంది. జరీ నా వాహబ్ పాత్ర ఈ కథకు ప్రాణం.

తమన్ నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. కార్తిక్ పళణి సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది. విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. అయితే ఎడిటింగ్, కథనంలో ఇంకాస్త పదును పెట్టాల్సిందన్న అభిప్రాయం కలుగుతుంది. ది రాజాసాబ్ పూర్తి స్థాయి హారర్ థ్రిల్లర్ అనుభూతిని ఇవ్వకపోయినా, చాలా రోజుల తర్వాత ప్రభాస్‌ను సరదా, కామెడీ టచ్ ఉన్న పాత్రలో చూడాలనుకునే అభిమానుల కోసం ఈ సినిమా ఒకసారి చూడదగినదే.

'జన నాయగన్' వివాదానికి తెర.. కోర్టులో నెగ్గిన నిర్మాతలు

తాజా చిత్రం 'జననాయగన్న'కు సంబంధించిన సెన్సార్ వివాదానికి ఇవాళఅబశ్రీశ్రీ తెరపడింది. ఈ చిత్రానికి 'యూఏ' సర్టిఫికెట్ జారీ చేయాలని కేంద్ర సెన్సార్ బోర్డును (సీబీఎఫ్‌సీ) మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. దీంతో రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో ప్రవేశించే ముందు విజయ్ నటించిన చివరి చిత్రంగా భావిస్తున్న ఈ సినిమా విడుదలకు కీలకమైన అడ్డంకి తొలగిపోయింది.

నెల రోజుల క్రితం సెన్సార్ కోసం ఉంచినా సర్టిఫికెట్ రాకపోవడంతో చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ హైకోర్టును ఆశ్రయించింది. సినిమాలో హింస ఎక్కువగా ఉందని, కొన్ని డైలాగులను మ్యూట్ చేయాలని డిసెంబర్ 19న సెన్సార్ బోర్డు సూచించింది. నిర్మాతలు అందుకు అంగీకరించినా, చివరి నిమిషంలో బోర్డు సభ్యులు మరికొన్ని అభ్యంతరాలు లేవనెత్తారు. కొన్ని సఅబశ్రీశ్రీన్నివేశాల్లో రక్షణ శాఖకు చెందిన చిహ్నాన్ని వాడారని, దీనిపై నిపుణుల అభిప్రాయం అవసరమని పేర్కొన్నారు. అలాగే మతపరమైన సున్నితమైన అంశాలు ఉన్నాయని కూడా అభ్యంతరం తెలిపారు.

ఈ కారణాలతో సర్టిఫికెట్ జారీలో జాప్యం జరిగింది. దీంతో ఈరోజు విడుద కావాల్సిన సినిమా విడుదలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం బుధవారం రాత్రి ప్రకటించింది. ఈ ప్రకటన తర్వాత, టికెట్లు బుక్ చేసుకున్న ప్రేక్షకులకు డబ్బు వాపసు ఇచ్చే ప్రక్రియను థియేటర్ల యాజమాన్యాలు ప్రారంభించాయి.



Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**